విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 29, జనవరి 2024

# గోరుకల్లు జలాశయానికి పొంచి ఉన్న ప్రమాదం

## ▸ నష్ట నివారణ చర్యలు చేపట్టాలి ▸▸▸ ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న

**విశాలాంధ్ర-నంద్యాల:** గోరుకల్లు జలాశయానికి ప్రమాదం పొంచి ఉందని, వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గోరుకల్లు రిజర్వాయర్ పై ఆయన విశ్లేషిస్తూ కరువు నేలకు కృష్ణా జలాలను మళ్ళించడంలో కీలకంగా మారిన గోరుకల్లు ప్రాజెక్టు శంకుస్థాపన జరిగి నేటికీ 30 సంవత్సరాలు పూర్తయింది. 1993 జనవరి 21న నాటి ప్రధాని పీవీ.నరసింహారావు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సీమకు తలమానికంగా ఉన్న ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 12 టీఎంసీలు, శ్రీశైలం డ్యాం వరద జలాలు సీమకు తరలించి కడప జిల్లాలోని గండికోట రిజర్వాయర్‌కుఅందించి సాగు,తాగునీరు అందించాలన్నదే గోరుకల్లు రిజర్వాయర్ యొక్క ముఖ్య ఉద్దేశం. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి గాలేరు ద్వారా 650 గ్రామాలకు త్రాగునీరు, 1.92 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ జలాశయం నుంచి తాగు, సాగు నీటికే కాకుండా పరిశ్రమలకు కూడా నీటి కేటాయింపులు జరిగాయి. ప్రస్తుతం గోరుకల్లు నుంచి మహా సిమెంట్ పరిశ్రమకు పంపింగ్ చేస్తున్నారు. ఆసియాలోనే అత్యంత భారీ పరిశ్రమ అయిన గ్రీన్‌కోలో హైడల్ విద్యుత్ ఉత్పత్తికి రెండు టీఎంసీల నీటిని అందించి రీసైక్లింగ్ ద్వారా గోరుకల్లు రాజర్వాయర్ లోకి వదులుతున్నారు. రూ.297 కోట్ల వ్యయంతో గోరుకల్లు నుంచి డోన్ నియోజకవర్గానికి తాగునీరు అందించేందుకు వాటర్ గ్రిడ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవలే ట్రయల్ రన్ కూడా చేశారు. కరువును శాశ్వతంగా దూరం చేసే గోరుకల్లు రిజర్వాయర్ భద్రతను మరిచిన అధికారులు కరకట్టపై ముళ్ళ పొదలు, చెట్లతో నిండిపోయి కరకట్ట ఏ సమయములోనైనా దెబ్బతినే అవకాశాలున్నాయి. రిజర్వాయర్‌కు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గ్రామాలు వదిలి వెళ్లిపోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రమాదాలను గుర్తించి అధికారులు వేగవంతంగా పనులు పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో ఈ ఖరీఫ్ సీజన్ లోపు రిజర్వాయర్‌లో ఉన్న లోపాలను పూర్తి చేయకపోతే రైతులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం-ఎమ్మెల్యే గంగుల

**విశాలాంధ్ర-ఉయ్యాలవాడ:** గుర్తుతెలియని వ్యక్తులు పంట దిగుబడులకు నిప్పు పెట్టడంతో కాలి బూడిదై నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు.ఈనెల 25న రాత్రి మండలంలోని కొందుపల్లెకు చెందిన అంబటి శేఖర్‌రెడ్డి, పాణ్యం బాలయ్య, కమ్మరి రవి కుమార్ ఆచారి, విశ్వనాథరెడ్డిలకు చెందిన పొగాకు, కంది, జొన్న పంట దిగుబడులకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన విషయం తెలిసిందే. బాధిత రైతుల దిగుబడులంతా కాలి బూడిదైన సంఘటన తెలుసు కున్న ఎమ్మెల్యే ఆదివారం గ్రామానికి చేరుకొని సంఘటన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత రైతులను పరామర్శించి ఓదార్చి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సంఘటనకు పాల్పడిన వారు ఎంతటి వారినైనా వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. జరిగిన పంట నష్టంపై అంచనా వేయాలని మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర కుమార్‌ను ఆదేశించారు. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సీఎం సహాయం నిధి నుండి బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, గ్రామ నాయకులు అంబటి తులసిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, పల్లె మహేశ్వరరెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జల కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సస్యరక్షణతో అధిక దిగుబడులు

**విశాలాంధ్ర-చాగలమర్రి :** డిప్లమా అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్స్ ఫర్ ఇన్పుట్ డీలర్స్ సభ్యులకు సీడ్ ప్రొటెక్షన్ ప్రోగ్రాంను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్లమో చేసిన డీలర్లు వ్యవసాయ విస్తరణ సేవలకై ఉత్పాదకత వర్తకులకు సేవా యోగ్యత శిక్షణ కార్యక్రమం ఇచ్చారు ఇందులో భాగంగా చాగలమరి మండలంలోని వనిపెంట, శెట్టివీడు గ్రామ పరిసరాల్లోని సజ్జ, మొక్కజొన్న సీడ్ పంటలపై అవగాహన కార్యక్రమాన్ని ఫెసిలిటర్ యోగిరెడ్డి పంటలపై సస్యరక్షణ, పురుగుమందు నివారణ, పంటల ఉత్పత్తుల గురించి పలు కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సీడు పంటల యొక్క యాజమాన్యం కాల వ్యవధి చీడపీడలు తెగుళ్ల వాతావరణ అనుకూలతలను గురించి సభ్యులకు తెలియజేశారు ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నాన్నారు. కార్యక్రమంలో విత్తన కంపెనీ బ్రీడర్ మేనేజర్ పవన్, రహమతుల్లా భాష, చాగలమర్రి డీలర్లు రవి, సల్లా నాగరాజు, ప్రసాద్‌రెడ్డి, బ్రహ్మయ్య, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర, బాబు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా కలెక్టర్‌గా శ్రీనివాసులు

**విశాలాంధ్ర - నంద్యాల :** నంద్యాల జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సామున్ బదిలీ అయ్యారు. ఆయనస్థానంలో జిల్లానూతన కలెక్టర్‌గా ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులును నియమిస్తూ రాష్ట్ర పరిపాలన విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయా జిల్లాలో 3 సంవత్సరాలుగా విధుల్లో ఉన్న వారిని, స్థానికతను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలన విభాగం రాష్ట్రవ్యాప్తంగా 21 మంది జిల్లా కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ను బదిలీ చేసింది. ఆయన స్థానంలో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న డా.కె.శ్రీనివాసులును నంద్యాల జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండు మూడు రోజుల్లో నూతన కలెక్టర్ బాధ్యతలు చేపట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# నాటు సారా తయారీ..విక్రేతలపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తాం

**విశాలాంధ్ర- ఆత్మకూరు రూరల్ :** నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీరారెడ్డి, ఆత్మకూరు ఎస్డిపిఓ శ్రీనివాసరావు, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.నాగభూషణ్ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్సై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ పొలిమేరలో నాటుసారా తయారీ స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. ఈ మెరుపు దాడిలో 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 14 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై కృష్ణమూర్తి తనపోలీస్ సిబ్బందితో వెళ్లి నాటుసారా స్థావరాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ నాటు సారా తయారు చేసే వ్యక్తులపై సారాను విక్రయించే వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని పేర్కొన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

## ఉమ్మడి జిల్లాల సమావేశాలు జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - నంద్యాల :** కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీలో తనిష్క కళ్యాణ మండపంలో ఉమ్మడి నంద్యాల, కర్నూలు జిల్లాల విస్తృతస్థాయి సమావేశం సోమవారం (నేడు) నిర్వహించనున్నట్లు నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏఐసీసీ సిడబ్ల్యుసి మెంబర్స్ డా.ఎన్.రఘువీరారెడ్డి, గిడుగు రుద్ర రాజు,రాష్ట్ర ముఖ్యనాయకులు హాజరవుతున్నారన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, పీసీసీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డలో జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ నాయకులు భారీ స్వాగతం పలకనున్నట్లు తెలిపారు.

## ఉచితశాంతి రథం.. ఫ్రీజర్‌బాక్స్‌లు అందుబాటులోకి

**విశాలాంధ్ర-బనగానపల్లె :** నియోజకవర్గంలో మృతిచెందిన వారి పార్థివదేహాన్ని స్మశాన వాటికకు తీసుకొని వెళ్ళటానికి శాంతి రథం, ఫ్రీజర్ బాక్స్‌ను రూ.11లక్షలతో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తల్లి దండ్రులుకీ.శే.లక్ష్మమ్మ, కీ.శే. గుర్రెడ్డి,సోదరుడు కీ.శే. బాల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం సోదరులు మాజీ సర్పంచు రాజారెడ్డి, రామనాథ్‌రెడ్డితో కలిసి పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో ప్రారంభించారు. జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో కులం, మతంతో నిమిత్తం లేకుండా అన్ని వర్గాల వారు మరణించిన వారి అంతిమ యాత్ర, దహన సంస్కారాల నిమిత్తం వాటిని వినియోగించుకోవాలన్నారు.అవరార్థులు లక్ష్మిరెడ్డి 6305949418 నెంబరును సంప్రదించి ఉచితంగా తీసుకెళ్లవచ్చన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

**విశాలాంధ్ర-ఆళ్లగడ్డ:** జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు తమ అకాడమీ విద్యార్థులు ఎంపికయ్యారని మౌళి తైక్వాండో అకాడమీ కోచ్‌లు ఎల్.టి గురుచంద్రశేఖర్, ఎల్.టి భువనేశ్వరిలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈనెల 20, 21వ తేదీల్లో నంద్యాలలోని పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో 37 వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల తైక్వాండో పోటీలలో తమ అకాడమీ విద్యార్థులు డింపుల్, చైతన్య రామ్ మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. డింపుల్ చైతన్య రామ్ లు బంగారు పథకం సాధించి పూంసే విభాగంలో ఎంపికయ్యారన్నారు. వీరు ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.జయరాజ్,అయినయ, గోపికస్వాతి సిల్వర్ మెడల్‌లు, గోపీచంద్రారాయ్, ధరణి బ్రాంజ్ మెడల్ సాధించారన్నారు.

## కౌలురైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర- ఆత్మకూరు టౌన్ :** స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం క్యాలెండర్ 2024ను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులు, మండల, పట్టణ నాయకులు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## హాజరైన మాజీ ఎంపీ గంగుల, శాసనమండలి మాజీ విప్ గంగుల

**విశాలాంధ్ర-ఆళ్లగడ్డ :** పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాలలో 1956 నుండి 2023 వరకు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కనుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి, శాసనమండలి మాజీ విప్, రాష్ట్ర జల వనరులశాఖ సలహా మండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డితో పాటు ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డితో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు కొన్నేళ్ల తర్వాత ఒకరినొకరు కలవడంతో అలనాటి జ్ఞాపకాలు, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి మాట్లా డుతూ పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో తనకు అవకాశం కల్పించినందుకు ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. పలువురు మిత్రులకు సమాచారం లేకపోవడంతో వారు రాలేకపోయారని ఈవిషయం తనను నిరుత్సాహపరిచిం దన్నారు. భవిష్యత్తులో మళ్లీమళ్లీ ఇలాంటి కార్యక్రమా లు జరగాలని ప్రతి వార్షికోత్సవానికి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించేలా చూడాలని ఆయన కోరారు. రెండు గదులతో ఉన్న పాఠశాల మంచిగా రూపుదిద్దు కోవడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనేలా చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయు లపై ఉందన్నారు. వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశా లకు 12 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చిన స్వర్గీయ ఎద్దుల పాపమ్మ, మద్దిలేటి రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఎంతోదూర దృష్టితో వారు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వారి గొప్ప తనమన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నతస్థాయికి చేరుకున్నారన్నారు. విద్య నూ తన ఒరవడి తొక్కుతున్న ఈ రోజుల్లో ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యను బోధించాలన్నారు. మాస్టర్‌ప్లాన్‌తో వైపిఎం పాఠశాలను రూపు దిద్దాలని పూర్వవిద్యార్థులు అందరం కలిసి సమష్టిగా మన పాఠశాల రూపురేఖలను మార్చుకుందామన్నారు. మాజీవిప్ గంగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం కింద పాఠశాల రూపురేఖలు మార్చడం జరుగుతుందన్నారు. ఇప్పుడు నిబద్ధత తగ్గిందని ఉపాధ్యాయులు నిబద్ధతతో బోధించాల న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మాతండ్రి తిమ్మారెడ్డి ఆశయమని మా అన్న గంగుల ప్రతాపరెడ్డి ఎర్రగుంట్లలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డలో కూడా డిగ్రీ కళా శాలను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కళాశాల ఆస్తిని కాపాడతామని అందుకే రూ.50 లక్షలతో కళాశాల చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటుకు ప్రభు త్వానికి నివేదికలు పంపమన్నారు. త్వరలోనే అను మతులు మంజూరు అవుతాయన్నారు. ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి మాట్లాడుతూ నేను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదివానని వారు ప్రతి సంవత్సరం రీ యూనియన్ ప్రోగ్రాం కింద పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులతో సమావేశాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రతిఏడాది ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంతో ఎంతో ఉన్నతస్థాయికి చేరిన పూర్వ విద్యార్థులు తమవంతు బాసటగా నిలిచి మన వైపిపిఎం పాఠశాలను మంచి భవిష్యత్తు ఉన్న పాఠశాలగా రూపుదిద్దుకోవచ్చన్నారు. మాపెదనాన్న విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారని వారు చెప్పినట్లుగానే ఈనెల 30న మన కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.అనంతరం పూర్వవిద్యార్థులు మాజీ జిల్లా న్యాయమూర్తి శివప్రసాదరావు, డా.రాంగోపాల్‌రెడ్డి, విశ్వభారతి హాస్పిటల్స్ డైరెక్టర్ నాగిరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ శంకర్‌రెడ్డి, ఏవీఎస్.రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్‌రెడ్డి, మండల విద్యాధికారిణి శోభా వివేకవతి, వైపిపిఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగ్రహం తప్పదని గ్రహించే స్వరం మార్చాడు

**విశాలాంధ్ర- ఆత్మకూరు టౌన్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వరం మారు తోందని, గతంలో ఉన్న ధైర్యం, నమ్మకం పూర్తిగా సన్నగిల్లినట్టు తాజాగా ఆయన మాటల్ని బట్టి తెలుస్తోందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. 2021లో ఎవరినీ లెక్కచేయకుండా అహంకారంతో విర్రవీగిన ముఖ్యమంత్రి, ఒకానొక సందర్భంలో నావెంట్రుక కూడా పీకలేరు అన్న విషయం ప్రజలు గుర్తించాలని, అదే వ్యక్తి ఇప్పుడు పీకేసినా పర్వాలేదు అంటున్నాడని ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2021లో **'నా వెంట్రుక కూడా పీకలేరు'** అన్న వ్యక్తే, 2022లో **నన్ను నమ్మండి** అని ప్రజల్ని వేడుకునే పరిస్థితికి వచ్చాడు.. 2023 వచ్చేసరికి మరింత దిగజారి **'మిమ్మల్నే నమ్ముకున్నాను'** అనే దీనావస్థకు వచ్చాడు ఇప్పుడు ఏకంగా ప్రజలు ఇక తనను, తన ప్రభుత్వాన్ని నమ్మడంలేదని గ్రహించి, చివరకు ఓడిపోయినా పరవాలేదు సంతో షంగా దిగిపోతాను' అనడం ఆయనలో పరాకాష్టకు చేరిన ఓటమి భయానికి నిదర్శనం అని మాజీ ఎమ్మెల్యే బుడ్డా అన్నారు. ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందన్న భయంతోనే జగన్‌రెడ్డి, అనేకరకాలుగా అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతున్నాడు. జగన్ అక్రమాల కారణంగానే ఈఏడాది జనవరి 5న రావాల్సిన ఓటర్‌జాబితా 22న విడుదల్కెంది. ఓటర్ల జాబితాలో ప్రభుత్వం అనేక అవకతవకలకు, అక్రమాలకు పాల్పడినారనేది వాస్తవం. ప్రజలు తనకు, తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్న భయంతోనే జగన్‌రెడ్డి చివరకు దొంగఓట్లను, నకిలీ ఓటర్లను నమ్ముకునే దుస్థితికి దిగజారాడని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి విమర్శించారు.

# టీడీపీతోనే బీసీల అభ్యున్నతి

**విశాలాంధ్ర -కొలిమిగుండ్ల :** టీడీపీకి బీసీలు వెన్నెముకని వారి అభివృద్ధి సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని బీసీ నాయకులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీసాయి సదన్ సమావేశ మందిరంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు జయహో బీసీ కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షులు మూలరామేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయుడు, సుబ్బరాయుడు, నియోజవర్గ టిడిపి అనుబంధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. బీసీల అభివృద్ధి సంక్షేమానికి తోడ్పాటు అందించే సబ్సిడీ రుణాలు తొలగించారన్నారు. స్థానిక సంస్థల్లో 34% ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించడంతో రాజ్యాంగబద్ధ పదవులను బీసీలు కోల్పోయారన్నారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన 75 మంది బీసీ నాయకులను వైసీపీ ప్రభుత్వం హత్య చేసిందని 2540 మంది దాడులకు గురయ్యారన్నారు. బీసీ కార్పొరేషన్లను నిర్వీరం చేశారన్నారు. చేనేత, బోయ, నాయి బ్రాహ్మణ, రజక,మస్తకార,గీతా, కురువ,యాదవ తది తర వెనుకబడిన కులాలను వైసీపీ ప్రభుత్వం అణచివేసిందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం తెస్తామన్నారు. బడుగు బలహీన వెనుకబడిన వర్గాల ప్రగతి తెలుగుదేశం తోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండలతెలుగు యువత కార్యదర్శి నంద్యాల ప్రసాద్, మధు, ఆది, సర్పంచ్ శివశంకర్, రామయ్య, బెలుం హుస్సేనయ్య, సీతారామయ్య, పెద్దరాజు, డిస్ గోపాల్,మద్దిలేటి, కోఆర్డినేటర్ కోటపాడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-బనగానపల్లె:** మండలం చెరువుపల్లిలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం తమకు రెండు కళ్ళు లాంటివి అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, పంచాయతీరాజ్ ఇంజనీర్ మహేష్, గ్రామీణ నీటి పారుదలశాఖ ఇంజనీర్ సాయి కృష్ణ, జిల్లా వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, చెరువుపల్లె సర్పంచ్ హుస్సేన్‌బి, పుల్లయ్య, నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం వారి కలయిక

**విశాలాంధ్ర-చాగలమర్రి:** చాగలమర్రి పట్టణంలోని ఆర్‌సిఎం ఉన్నత పాఠశాలలో చదివిన పది 2002-03 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కర్నూలు, కడప, అనంతపురం, హైదరాబాదు,బెంగుళూరు, ఆయా ప్రాంతాల్లో స్థిరపడిన 45 మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. 21 ఏళ్ల తరువాత ఒకరినొకరు పలకరించుకొని ఆనందంతో పులకించిపోయారు. అలనాటి జ్ఞాపకాలు, ఆనందాన్ని పంచుకున్నారు. జీవితంలో సాధించిన విజయాలు, కష్టాల గురించి చర్చించుకున్నారు. అనంతరం పాదర్ ప్రకాష్,అప్పటి పాఠశాల హెచ్‌ఎం భాస్కరరెడ్డి, పూర్వ ఉపాధ్యాయులు మౌళాళి,రాజ్‌కుమార్ రెడ్డి, గౌస్,జీవరత్నంలకు మెమెంటోలు అందజేసి శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుధాకర్, బాలు, రాజేష్, ఓబులేష్, హుసేన్ భాష, నూర్భాషా, నగేష్, దస్తగిరి, మంజుల, సుమలత, మధులత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కృషి చేస్తాం

**విశాలాంధ్ర - వెలుగోడు :** మండలంలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. వెలుగోడులోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం వాసవి ఆర్యవైశ్య సంఘము మండల నాయకులు బళ్ళాని సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశంలో మాజీ అధ్యక్షుడు రామకృష్ణ, అమ్మవారి సంఘం అధ్యక్షుడు లాలం సుధాకర్ తో కలసి సభ్యులంతా కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడుగా గుంతకందాలకు చెందిన బచ్చు రామును, ప్రధాన కార్యదర్శి వెలుగోడు సంబు రామయ్య, పరుచూరి కుమార్, ఉపాధ్యక్షులుగా సోమా చంద్రశేఖర్ ( వేల్పనూరు), రేగడగూడూరు సత్యనారాయణ, వెలుగోడుకు చెందిన బి. లక్ష్మీనారాయణ, ఎల్.మల్లికార్జున, సహాయ కార్యదర్శులు గా వెలుగోడు ఎల్.శ్రీనివాసులు , అబ్దుల్లా పురం రమణ , బోయరేవుల సాంబయ్య , రేగడ గూడూరు గోపాల కృష్ణయ్య ,మిగతా 5 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు చెప్పారు.

## ఆర్థిక సాయం అందించిన బీసీ



**విశాలాంధ్ర-బనగానపల్లె :** మండలం యనకండ్ల గ్రామంలో, మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి,బిసి ఇందిరమ్మ దంపతుల ఆశీర్వాదం తో,గ్రామంలోనే టీడీపీ నాయకుడు బీసీ మదన భూపాల్‌రెడ్డి అదే గ్రామానికి చెందిన హుస్సేన్‌సాహెబ్ కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం అందించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

# విద్యార్థుల లక్ష్యాలు ఎల్లప్పుడూ ఉన్నతంగానే ఉండాలి

**విశాలాంధ్ర - ఆత్మకూర్ రూరల్ :** ఆత్మకూరు డివిజన్‌లోని బీసీ వసతి గృహ పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం గవర్నమెంట్ బీసీ కళాశాల వసతి గృహంలో ప్రేరణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ ప్రేరణ తరగతులను నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ మరియు సాధికారత అధికారి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ప్రేరణ తరగతులకు ఆత్మకూరు డివిజన్ నందు గల 5 ప్రీ మెట్రిక్ హాస్టల్స్ కు సంబంధించిన పదోతరగతి విద్యార్థులు మరియు వసతిగృహ సంరక్షణ అధికారులు హాజరవడం జరిగింది. మరియు మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించడం జరిగింది.

**ఆళ్లగడ్డ :** విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని లక్ష్మీదేవి అన్నారు. పట్టణంలోని బీసీ వసతి గృహంలో జిల్లాలోని పదవ తరగతి వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. నిపుణులైన అధ్యాపక బృందంచే విద్యార్థులకు చక్కటి మెలుకువలను అందించడం జరిగింది. ఆళ్లగడ్డ వసతి గృహ సంక్షేమ అధికారి సురేష్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సమయం తక్కువగా ఉందని, ఉన్నటువంటి ఈ తక్కువ సమయాన్ని ఉత్తమంగా ఉపయోగించుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు సువర్ణ , హరిత , ఎల్లమ్మ మరియు గ్రేడ్ వన్ ఆఫీసర్ మురళి , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

Change of Name

I GUNDREDDY REGINA (old name) W/o GUNDREDDY VARA PRASADA REDDY, H. No. 30-276-B1, Bommala Satram, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name GUNDREDDY REGINA (old name) To KASIPATHI REGINA (New name) and known as KASIPATHI REGINA.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 29, జనవరి 2024



## మద్యంపై యుద్ధం పేరుతో 31న ఛలో విజయవాడ

**విశాలాంధ్ర- కర్నూలు సిటీ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 31న మద్యంపై యుద్ధం పేరు తో చేపట్టిన ఛలో విజయవాడ విజయ వంతం చేయాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఎస్ గిడ్డమ్మ, శ్రావణి రెడ్డిలు కోరారు. ఆదివారం కర్నూలు సీఆర్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఛలో విజయవాడ కార్యక్రమం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని మద్యం ఏరులై ప్రవహిస్తున్నదని, మద్యపానంతో 70 శాతం కుటుంబాలు తీవ్రంగా దారిద్రపు దిగువకు వెళ్లాయని తెలిపారు. చిన్న వయసులోనే మద్యానికి బానిసలై ఆరోగ్యాలు పాడుచేసుకుని ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తక్షణమే మద్య పానంపై నిషేధించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం దానికి తోడు జగనన్న సొంత బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని చెప్పారు. అధికారంలోకి రాక ముందు పాదయాత్ర సంద ర్భంగా నేను అధికారంలోకి వస్తే మహిళలకు మంచి రోజులు వస్తాయని సంపూర్ణ మద్యపాన నిషేధం విధిస్తామని మహిళలకు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కారని తెలిపారు. ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో మద్యానికి బానిసలై చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్గ్రేసియా 10 లక్షలు చెల్లించాలని కోరారు. ఈనెల 31వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో జరుగనున్న ధర్నాలో కర్నూలు నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు. ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో మద్యానికి బానిసలై చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్గ్రేసియా రూ.10 లక్షలు చెల్లించాలని, విజయవాడ ధర్నాచౌక్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని కర్నూలు జిల్లా నుండి కూడా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మద్యపానానికి వ్యతిరేకంగా జరిగే ధర్నాలో పాల్గొనాలని కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ కార్యదర్శి రేణుక నగర నాయకురాలు కోటమ్మ పావని సంతోషిలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సాక్షిగా విద్యార్థుల నీటి కష్టాలు

### మంచినీటి కోసం అవస్థలు పడుతున్న హాస్టల్ విద్యార్థులు
### నీరు లేక వెను తిరిగిన విద్యార్థులు- పట్టించుకోని వార్డెన్లు

**విశాలాంధ్ర- కల్లూరు:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి పక్కనే ఉన్న బాలికల హాస్టల్లో మంచినీరు లేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువాడనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈమేరకు ఆదివారం కలెక్టరేట్ కార్యాలయా వరణంలో ఉన్న శుద్ధ జలాల కోసం హాస్టల్ విద్యార్థులు బిందెలు వాటర్ బాటిల్లు తీసుకొని నీటి కోసం కొండంత ఆశతో అక్కడికి వెళ్ళగా నీరు రాకపోవడంతో వచ్చిన అడబాదడప నీటిని బాటిల్లతో దాహం తీర్చుకోగా మరి కొంతమంది విద్యార్థినిలు చేసేదేమీ లేక కాలి బిందెలు బాటిలతో వచ్చిన దారినే తిరిగి వెళ్ళిపోయారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పక్కన ఉన్న హాస్టల్లో దుస్థితి ఇలాంటి పరిస్థితి ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే హాస్టల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. హాస్టల్ పర్యవేక్షణ అధికారులు చుట్ట చూపులా వచ్చి వెళ్లడం తప్ప విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోపక్క హాస్టల్ ప్రాంగణంలో తిను బండారాలను విక్రయించుకునేందుకు వారికి అనువైన వారికి అనుమతులు ఇచ్చి వచ్చిన నగదులో వాటాలు అధికారుల సైతం పంచుకుంన్నట్లు మరో కొత్త వ్యక్తులకు తినుబండారాలు అమ్ముకునే అవకాశాలు లేకుండా ఏళ్ల తరబడి అనువైన వారికి వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిలు ఏదైనా వస్తువుల కొనాలంటే వారు పెట్టిన అధిక ధరలు పెట్టే కొనుగోలు చేసే పరిస్థితులు దాపరిచాయని నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్లో నెలకొన్న సమస్యలపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## గంజిహళ్లి అంగన్వాడీ పాలు దిబ్బల పాలు

**విశాలాంధ్ర-గోనెగండ్ల:** మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో అంగన్వాడీ పాల ప్యాకెట్లు గంజిహళ్లి గ్రామ శివారులో దిబ్బలో పాల ప్యాకెట్లు పారేశారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్వాడీ పాలు దిబ్బల పాల్యాయి.పిల్లలకు పంచాల్సిన పాల ప్యాకెట్లు దిబ్బల పాల్యాయి.

**సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి వివరణ :**

గంజిహళ్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లకు 50 రోజుల క్రితం ఆపాల ప్యాకెట్లు స్టాక్ దించారు.అదే సమయంలో అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ ఆయాలు,42 రోజులకు సమ్మెకు వెళ్లడంతో ఆపాల ప్యాకెట్లు పురుగులు పడి చెడి పోవడంతో ఈపాల ప్యాకెట్లుస్టాక్ దిబ్బలో వేశారు.సమ్మె సమయం లో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం ఉద్యోగస్తులు భాధ్యతలు అప్పజెప్పడంతో వారుపంచలేక పోయారని, ఆపాల ప్యాకెట్లులో పురుగులు పడి దుర్వాసన రావడంతో దిబ్బలో పారవేయడం జరిగింది.

## టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

**విశాలాంధ్ర-ఎమ్మిగనూరు :**ఎమ్మిగనూరు పట్టణంలోని 7వ వార్డు ఎస్సి కాలనికి చెందిన తటస్థ నాయకులు కదిరికోట షాలేము, వారి అనుచరులు మూర్తి, సునీల్, ఏమిలమ్మా, సురేష్, చిన్న, హనుమంతు, ఆంథొనమ్మ, భారతి తదితర సుమారు 150 కుటుంబాలు 7వ వార్డు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి అధ్యక్షతన టిడిపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో టిడిపి పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు వారు ప్రకటించారు. అనంతరం పార్టీ లోకి చేరిన వారందరికీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పి టిడిపి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.

# రాతియుగం పోవాలి-స్వర్ణ యుగం రావాలి..!

- రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ నాది... మార్పుకు సిద్ధం కండి..!
- సైకో జగన్‌ను ప్రజలే సాగనంపుతారు..!!
- పత్తికొండలో నిర్వహించిన రా.. కదలిరా...
- బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

**విశాలాంధ్ర-పత్తికొండ:** రాష్ట్రంలో వైసిపి దుర్మార్గపు పాలన కొనసాగిస్తుందని తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎద్దేవాచేశారు. ఆదివారం తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా బహిరంగ సభ ఆదోని రోడ్డులో సిద్ధం ఫిల్లింగ్ స్టేషన్ దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ సభకు కర్నూలు పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాల తెదేపా ఇన్చార్జీలు, వేలాదిమంది తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎన్నికలు రాకముందే యుద్ధరంగం నుంచి పారిపోయారని, వైసీపీని ఓడించ దానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగన్ పాలనలో రద్దులు, కూల్చివేతలు, దాడులు, కేసులు తప్ప ఏమీ లేవని, మద్యం పేరుతో ప్రజల రక్తాన్ని తాగే జలగ జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. జగన్ ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను నమ్మించి, అన్నింటినీ నాశనం చేశారన్నారు. జగన్ రెడ్డి పాలన ప్రతి ఒక్కరిని బాధించిందని, ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను హింసిస్తున్నారన్నారు. సైకో జగన్మోహన్ రెడ్డికి పత్తికొండ సభను చూస్తే రాత్రికి నిద్ర పట్టదన్నారు. టీడీపీ-జనసేన కూటమి గెలుపును ఎవరూ ఆపలేరని, దీనికి నిదర్శనం పత్తికొండ సభను చూస్తే అర్థమవుతోందన్నారు.రా కదలిరా అంటే జనసముద్రంలా కదలి వచ్చారని, నా జీవితంలో ఇంత దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదన్నారు. జగన్ రెడ్డికి ఎక్కువ సీట్లు కట్టబెట్టిన కర్నూలుకు వైసీపీ ఒరగబెట్టిందేమీ లేదన్నారు. సంపద సృష్టించడం చేతగాదు కానీ కన్నార్పకుండా అబద్ధాలు చెప్పడంలో జగన్ పీహెచ్ డీ చేశారన్నారు. జగన్ రెడ్డి ప్రజల బిడ్డ కాదు, రాష్ట్రానికి క్యాన్సర్ గడ్డ అని పేర్కొన్నారు. బీసీలు ఎక్కువగా ఉన్న ప్రాంతం ఇది. బీసీలకు జగన్ రెడ్డి ఏమాత్రం న్యాయం చేయలేదని,అన్ని పథకాలను రద్దు చేసి బీసీల గొంతు కోశారన్నారు. నా ఎస్సీ, నా బిసి, నా మైనారిటీ అని జగన్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతూ, బీసీ ఎస్సీ మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు ఎమ్మెల్యేలకు ఎమ్మెల్యే సీట్లు ఎగ్గొట్టారన్నారు. ఆలూరు నియోజకవర్గం బీసీ సామాజిక వర్గానికి చెందిన బెంజి కారు మంత్రికి సైతం మొండి చేయి చూపడం జరిగిందన్నారు.కర్నూలు నుంచి నిత్యం ప్రజలు వలసలు వెళ్లడం జరుగుతుందని, టీడీపీ అధికారంలోకి వస్తే వలసలను అరికడతాం అన్నారు. వెనుకబడిన వర్గాలకు చెందిన కేఈ కృష్ణమూర్తిని డిప్యూటీ సీఎం చేసిన పార్టీ తెలుగుదేశం అని, అనేక మంది బీసీ నాయకులను అందించిన పార్టీ తెలుగుదేశం అన్నారు.బీసీలను అన్ని విధాల ఆదుకునే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుందని,నేడు బీసీలపై అనేక దాడులు జరుగుతున్నాయని, తన సోదరిని వేధిస్తున్నారని అడిగిన అమర్ నాథ్ అనే వ్యక్తిని దహనం చేయగా,కనీసం వారి కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. బీసీలపై దాడులకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు లేవన్నారు. కోడికత్తి కేసు డ్రామా మనం చూస్తున్నాం అని,కోడికత్తి శ్రీను ఐదేళ్ల నుంచి జైల్లో ఉన్నాడని, జగన్ రెడ్డి బాబాయిని చంపిన వ్యక్తి రోడ్డుపై తిరుగుతున్నా ఏ మాత్రం పట్టించుకోవడం జగన్ రెడ్డి కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధం అని సభలు పెడుతున్నారని, వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జాబు రావాలంటే బాబు రావాలన్నారు. ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాదన్నారు. హైదరాబాద్, బెంగళూరుకు వలసవెళ్లే పనిలేకుండా వర్క్ ఫ్రమ్ హెూం కల్పించేలా చర్యలు తీసుకుంటాం అన్నారు. మీ భవిష్యత్ ను బంగారు భవిష్యత్ చేస్తాం అని, ఎన్నికలకు 73రోజుల సమయం ఉందని, పార్టీ శ్రేణులు73 రోజుల పాటు సైకిలెక్కి తెదేపా, జనసేన జెండాలను పట్టుకుని ప్రతి ఇంటికి వెళ్లాలన్నారు. ఇండియా టుడే ఇంటర్వ్యూ చూస్తే బీకామ్ అంటే కూడా చెప్పలేని పరిస్థితిలో జగన్ రెడ్డి ఉన్నారని,జగన్ రెడ్డి ఎక్కడ చదివారో కూడా తెలియదన్నారు. జగన్ రెడ్డికి బిల్డప్ మాత్రం ఎక్కువ, సబ్జెక్టు మాత్రం ఏమీ లేదన్నారు.మైనార్టీలను నిర్లక్ష్యం చేసి, గతంలో ఉన్న పథకాలను రద్దు చేశారన్నారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని,వేధింపులు భరించలేక అబ్దుల్ సలాం కుటుంబం సామూహికంగా ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కుప్పంతో సహా 175 స్థానాలలో వైసిపి గెలుస్తుందని జగన్ చెబుతున్నారని, జగన్‌కు దమ్ముంటే పులివెందులలో గెలిచి చూపించాలని పత్తికొండ సభ నుండి సవాల్ విసురుతున్నా అన్నారు.వైసీపీ తరపున పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకడం లేదని, జగన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చడమే పనిగా పెట్టుకున్నారన్నారు. చెత్త ఎక్కడైనా చెత్తే అని,మార్చాల్సింది అభ్యర్థులను కాదు జగన్ రెడ్డిని అన్నారు. టీడీపీ తీసుకువచ్చిన 100 సంక్షేమ పథకాలను రద్దు చేశారని, జగన్ రెడ్డి పాలనలో నాతో సహా అందరూ బాధితులే అన్నారు. వంచనకు గురైన ప్రతి ఒక్కరు జగన్ రెడ్డిని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రతి ఊరిని, ఇంటిని నాశనం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు. రద్దులు, గుద్దులు, కూల్చివేతలు, దాడులు, కేసులు తప్ప జగన్ రెడ్డికి ఏమీ తెలియవన్నారు. కర్నూలును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం అని, సోలార్ పవర్ వ్యవస్థను ను ముందుకు తీసుకెళ్తాం అన్నారు. జే-బ్రాండ్లతో నాసిరకం మద్యం తీసుకువచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్నారు. మద్యం పేరుతో ప్రజల రక్తాన్ని తాగే జలగ జగన్మోహన్ రెడ్డి అని, అక్రమ ఇసుక తవ్వకాలతో ఎమ్మెల్యేలు వేలకోట్లు దోచేశారన్నారు. గోదావరి నీటిని రాయలసీమకు తీసుకువస్తామన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఆర్టీసీ ఛార్జీలు, పన్నులు పెరిగాయని,చెత్తపైనే పన్ను వేస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో రాయలసీమలో అనేక సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి నిధులు ఇవ్వడం జరిగిందని,గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు రూ.1800 కోట్లు ఖర్చు పెట్టాం అన్నారు. డోన్, పత్తికొండలో సాగునీటి కోసం లిఫ్ట్ ఇరిగేషన్ల కోసం రూ.260 కోట్లు మంజూరు చేశామన్నారు. హంద్రీ-నీవా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అన్ని చెరువులకు నీళ్ల ఇస్తామని,వేదావతి పూర్తిచేస్తే మెట్ట ప్రాంతాలు బాగుపడతాయన్నారు.ఓటుతో జగన్ రెడ్డి అనే భస్మాసురుడిని ప్రజలు వంచించాలని, ప్రజలే జగన్ రెడ్డి పతనానికి స్టార్ క్యాంపెనర్లన్నారు.ఐదుకోట్ల మంది ప్రజలు జగన్ రెడ్డి బాధితులే అని, ప్రజలు వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి అంతు చూస్తారన్నారు. తనకు పేపర్ లేదు, టీవీ లేదని జగన్ అంటున్నారని, అన్నీ అబద్ధాలే అన్నారు. కలియుగ భస్మాసురుడు జగన్ రెడ్డి అన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనేమహిళలకు మహాశక్తి పథకం కింద నెలనెలా ప్రతి మహిళకు రూ.1500 ఇస్తాం,తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అందరినీ చదివిస్తాం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. రైతులకు అన్నదాత కింద ఏడాదికి రూ.20వేలు,డ్రిప్ యంత్రాలతో పాటు అన్ని విధాలా రైతులను ఆదుకుంటామన్నారు.సామాజిక న్యాయం చేసిన పార్టీ తెదేపా అని,1995-96లో ఏ బి సి డి ఎస్సీ వర్గీకరణ తీసుకు రావడం తో మాదిగలకు చాలా వరకు న్యాయం జరిగిందన్నారు. కేంద్రం కూడా వర్గీకరణ చేస్తామంటుందని,టీడీపీ అధికారంలోకి వస్తే వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామన్నారు. కర్నూలులో వైసీపీ నేతలు అందినకాడికి దోచుకుంటున్నార ని, వీళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.భూములు, ఇసుక, ఎర్రమట్టి ఏదీ వదలడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవి కుటుంబ పాలన చేస్తూ పత్తికొండను ఆనకొండ చేసి దోచుకుంటుందన్నారు. కోడుమూరు సుధాకర్ సీటు విష్ణువర్ధన్ రెడ్డి పెత్తనం పెరిగిపోయిందన్నారు. కర్నూలులో హఫీజ్ ఖాన్ అవినీతిలో కింగ్ ఖాన్ అని, వక్ఫ్ భూములు కొట్టేసారన్నారు.మార్పుకు ప్రజలు సిద్ధంగా ఉంటే అభివృద్ధి చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం అన్నారు.కొబ్బరికాయలు కొట్టలేని వాళ్లు కూడా నా గురించి మాట్లాడతారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసిన ట్రాక్ రికార్డ్ నాది. నష్టపోయిన ఏపీని బాగుచేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. రాష్ట్రంలో రాతియుగం పోవాలి- స్వర్ణ యుగం రావాలన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జి కేఈ శ్యాంబాబు, మాజీ మంత్రులు కేఈ ప్రభాకర్, కర్నూల్ పార్లమెంటులోని ఏడు నియోజకవర్గ ఇన్చార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయాల్లోకి శ్రీ గాయత్రి హాస్పిటల్ అధినేత జిలాని భాష

**విశాలంధ్ర-కర్నూలు సిటీ:** శ్రీ గాయత్రీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, స్వచ్ఛంద సేవా కార్యకర్త జిలాని భాష రాజకీయాల్లో అడుగు పెట్టాలని ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఒక ముస్లిం అయి ఉండి ఆసుపత్రికి శ్రీ గాయత్రి పేరు పెట్టడంలోనే ఆయనలో ఎంతగా సెక్యులర్ భావాలు ఉన్నాయో అర్థం అవుతుంది. ఈ ఆస్పత్రి ప్రారంభించినప్పటి నుంచి ప్రతి వార్షికోత్సవం సందర్భంగా 2 వేల మందికి ఉచిత వైద్య సేవలు,అవసరమైన మందులను అందిస్తున్నారని రోగులు చెబుతున్నారు. మురికివాడలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు,పేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు, దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు పాత బస్తి మహిళలు చెబుతున్నారు.నంద్యాలకు చెందిన షేక్ హుసేన్ పీరా ఇతని తండ్రి హుసేన్ పీరా ప్రభుత్వ హైస్కూల్లో హిందీ ఉపాధ్యాయులుగా పని చేసేవారు. దేవనకొండ మండలం తెర్నేకల్లు గ్రామంలో పదో తరగతి పూర్తి చేసుకున్న షేక్ జిలాని ఎంబిఏ వరకు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ వేటలో పడ్డారు. రోగులకు సేవ చేసే ఉద్యోగం దొరికితే బావుండు అనుకొనే వారు జిలాని బాషా. తన అభిరుచి మేరకు వైద్య రంగానికి సంబంధించిన మెడికల్ రెప్ క్యాడిల్లా కంపెనీలో చేరారు. అలా పది సంవత్సరాలు మెడికల్ రెప్ గా పని చేశారు.షేక్ జిలాని బాష రోగులు అనారోగ్యంతో బాధపడే వారిని చూసి వీరికి స్వాంతన చేకూర్చడానికి ఏదో ఒకటి చేయాలని నిత్యం తపించేవారు.ఆ ఉద్యోగంలో సంతృప్తి చెందని షేక్ జిలాని భాష కర్నూల్ నగరంలోని మార్కెట్ యార్డ్ కమిటీ సమీపంలో శ్రీ గాయత్రి హాస్పిటల్ ను ప్రారంభించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కర్నూలు నగరంలోని గాయత్రి హాస్పిటల్ తన ప్రత్యేకతను నిలుపుకొంది. ఈ ఆసుపత్రి గత 15 సంవత్సరాలుగా ప్రజలకు అత్యుత్తమమైన వైద్య సేవలు అందిస్తూ జిల్లాలో మంచి పేరు సంపాదించుకున్నారు షేక్ జిలాని. మంచి సమాజం కోసం అంటూ ఆయన పరితపిస్తుంటారు. కర్నూల్ లో స్థిర నివాసం ఏర్పరచుకున్న ఆయన తనవంతుగా ప్రజాసేవ చేసేందుకు రాజకీయాలు అయితే సరైన వేదికగా నమ్ముతున్నారు.స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేస్తున్న షేక్ జిలాని భాష రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ప్రజలు చెబుతున్నారు. ఆయన ఆసక్తి ప్రజల ఆకాంక్ష మేరకు ఒకటి రెండు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం.

## ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు..కోట్లకు పడగెత్తిన డాక్యుమెంట్ రైటర్లు

### కోసిగి రిజిస్ట్రేషన్ చరిత్రలో ప్రభుత్వ రేటుకు ఒక్క రిజిస్ట్రేషన్ జరగని వైనం

**విశాలాంధ్ర-కోసిగి :** ప్రతి రైతుకు,సామాన్య ప్రజలకు అన్ని రకాల డాక్యు మెంట్లతో ఆస్తులకు పొలాలకు , స్థలాలకు సంబంధించి వాటికి ఆధారాలు పక్కా ఉండి ఒక హక్కుగా పరిగణించే రిజిస్ట్రేషన్ చాలా విలువైనది. ప్రతి ఒక్కరు కూడా అన్ని డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ పక్కాగా, యజమాన హక్కు కలిగి ఉండాలను కుంటారు. ప్రభుత్వం కూడా అన్ని వసతులతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేయబడుతుంది. ఇందుకు విరుద్ధంగా కోసిగి మండలంలో డాక్యుమెంట్ రైటర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ముక్కు పిండి వేలాది రూపాయలు సామాన్య ప్రజలనుంచి దోపిడి చేస్తూ పబ్బం గడుపుతున్నారు.రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే డాక్యుమెంట్ రైటర్ ల మాట వినాల్సిందే. వారు చెప్పింది వేదం , మాయమాటలతో మనకు తెలియని నిబంధనలతో నోళ్ళు మూయిస్తారు. ఇష్టం వచ్చినట్టు డబ్బులు దండుకుంటారు. పబ్లిక్ గా దోపిడీ చేస్తూ జనాల నుంచి ముక్కు పిండి అక్రమ వసూళ్లు చేస్తున్నారు. నొప్పి , బాధ కలగకుండా వేలాది రూపాయలు జేబులు నింపుకుంటున్నారు. సమాజంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతున్నారు.ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. వైసిపి ప్రభుత్వం ఇటువంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు చేయాలన్న నిబంధన కోసిగిలో అమలయ్యేనా అంటూ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మధ్యవర్తులతో ఆఫీసుకు సంబంధం లేదంటూ తాటాకు అక్షరాలతో రాసి చేతులు దులుపుకున్న ప్రభుత్వ అధికారులు ఇంత బహిరంగంగా విచ్చల విడిగా డబ్బులు వసూలు చేస్తున్న డాక్యుమెంట్ రైటర్ల పై చర్యలు తీసుకునే అధికారులే లేరా అంటూ సామాన్య రైతులు ఆవేదనతో పాటు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డాక్యుమెంట్ రైటర్లు చలామణి అయి కోట్లాది రూపాయల అక్రమ సొమ్ముకు పడగెత్తినారంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. బజార్ లో పబ్లిక్ గా నిలువు దోపిడీ చేస్తున్నారు. మరో విషయం ఏమిటంటే కోసిగి రిజిస్ట్రేషన్ కార్యాలయం పెట్టినప్పటి నుంచి నేటి వరకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రభుత్వ రేటుకు ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరగలేదు. ఇది జగమెరిగిన సత్యం.. ఇంత జరుగుతున్న కన్నెత్తి చూసే అధికారులే లేరంటూ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈదోపిడిని అరికట్టే అధికారి ఎప్పుడొస్తాడో వేచి చూడాలి.

## నేను జగన్ సైనికుడిని.. ప్రజా సేవకే అంకితమై వచ్చా..!

### ఆలూరు వైసీపీ ఇంచార్జి భూసేని విరుపాక్షి

**విశాలాంధ్ర-ఆస్పరి :** నేను దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమానిగా... ముఖ్యమంత్రి జగన్ సైనికుడిగా.. సామాన్య కార్యకర్తగా ప్రజాసేవకే అంకితమై రాజకీయాల్లోకి వచ్చానని, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతానని ఆలూరు వైసీపీ ఇంచార్జి చిప్పగిరి జడ్పీటీసీ భూసేని విరుపాక్షి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని బనువనూరు, ములగుందం, వలకూరబండ, కారుమంచి, వెంగళాయదొడ్డి గ్రామాలలో వైసీపీ ఇంచార్జి భూసేని విరుపాక్షి విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామ నాయకులను పరిచయం చేసుకున్నారు. ముందుగా ఆయా గ్రామాలలోనే వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. దర్గా, దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుం దని, చిప్పగిరి జెడ్పిటిసిగా గెలుపొందిన నాకు ఆలూరు నియో జక వర్గం వైసీపీ సమన్వయకర్తగా బాధ్యతలు ఇవ్వడం జరిగిందని, నేను ఏరోజు పార్టీలో పదవులు ఆశించలేదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికే సాధ్యమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునేందుకు ఏ విధంగా ఐక్యంగా పనిచేయాలో నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అందరి సహకారం, సమన్వయంతో గ్రామాలు అభివృద్ధి చేసుకుందామన్నారు.ప్రతికార్యకర్తకుఅండగా ఉంటానన్నారు. ఆలూరు నియోజకవర్గంలో మూడోసారి వైసీపీ జెండా ఎగరవేసి జగన్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి దొరబాబు, ఎంపీపీ సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, ఆస్పరి, చిప్పగిరి వైసీపీ మండల కన్వీనర్లు పెద్దయ్య, మారెయ్య, కుందనగుర్తి నాగప్ప, ఓబులేష్, కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి, మాజీ చైర్మన్ కేశవరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దత్తారెడ్డి, వెంకటరెడ్డి, ప్రభాకర్ రెడ్డి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు హరికృష్ణ, వైస్ ఎంపీపీలు ప్రకాష్, రాజన్న గౌడ్, జెసిఎస్ కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ లు పెద్దిరెడ్డి, వెంకటేష్, కౌలిట్ల, వైసీపీ నాయకులు మానంది, ప్రకాష్, కరుణాకర్, భీమన్న, చిన్నాయప్ప, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రంగన్న, యూత్ నాయకులు మసాలా ప్రకాష్,శివ, లక్మన్న తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే పరిశీలన

**విశాలాంధ్ర -కౌతాళం రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే కార్యక్రమాన్ని ఆదివారం డివిజన్ డెవలప్మెంట్ అధికారి నాగేశ్వరరావు పరిశీలించారు. ఆదివారము ఉదయం మండల పరిధిలోని ఎరిగేరి, కామవరం, ఉరుకుంద, హాల్వి గ్రామాలలో పర్యటించి సర్వేను పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయం చేరుకుని ఎంపిటిఓ సుబ్బారావు, పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తో సర్వేపై సమీక్ష నిర్వహించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 29, జనవరి 2024



# ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

## ఎస్టీయూ జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ నాగేంద్రప్ప

**విశాలాంధ్ర– ఆదోని రూరల్ :** పాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతూ ఎస్టీయూ డివిజన్ స్థాయి సమావేశము స్థానిక ఎస్టీయు భవనం యందు ఎస్టీయు సీనియర్ నాయకులు టి.కాశీ విశ్వనాథశాస్త్రి అధ్యక్షతన జరిగినది. ఈసమావేశమునకు ముఖ్య అతిథిగా ఎస్టీయూ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేంద్రప్ప హాజరై మాట్లాడుతూ రాష్ట్రములో పనిచేస్తున్న రెండు లక్షల మంది ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తమ కుటుంబ వైద్య అత్యవసరాల కోసం తమ నెలసరి జీతాల నుండి పొదుపు చేసుకున్న పీఎఫ్, ఏపీజీఎల్ఐసి లాంటి పొదుపు సొమ్ముల నుండి రుణాలకు దరఖాస్తు చేసుకున్న నెలలు తరబడి చెల్లించకపోవడాన్ని బాధాకరమని పేర్కొన్నారు. అదేవిధంగా పీఆర్సి నుండి 2023 జూలై వరకు అన్ని బకాయిలు పెండింగ్ లోనే ఉన్నాయని తెలియజేశారు. 2023 జూలై 13న ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో 2023 సెప్టెంబర్ నాటి బకాయిలన్నీ చెల్లించేస్తామని ఇచ్చిన హామీ వట్టి బుకాయింపేనని తేలిపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ అయితే పదవీ విరమణ తుదిఆర్థిక ప్రయోజనాలు సకాలంలో చెల్లించడము అనుమానమేనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్టీయూ సీనియర్ నాయకులు నాగప్రసాద్, శ్రీనివాసులు, బి.జ్యోతి మూర్తి, హనుమన్న, ఎం. శ్రీనివాసులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జేసీ కోర్టు ప్రకారంగా నడుచుకున్నాం-ఎవరికి అన్యాయం చేయలేదు

**విశాలాంధ్ర-హెాలగుంద :** హెాలగుందలో జే వీరభద్రప్ప చెందిన511%ఎ%1 లో ఒక ఎకరా 22 సెంట్లు భూతగాదాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టు ఇచ్చిన ఆర్డర్ ప్రకారంగా తాము నడుచుకున్నామని తాసిల్దార్ హుస్సేన్ సాబ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినోజ్ కుమార్ అన్నారు తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తాసిల్దార్ హుస్సేన్ సాబ్ మాట్లాడుతూ వీరభద్రప్ప వారసు దారులకు చెందిన భూమి విషయంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని భూ రికార్డులను తారుమారు చెయ్యలేదని ఎవరికి అన్యాయం చేయలేదనిఅన్నారు అయితే వీర భద్రప్ప కుటుంబ సభ్యులు మరియు లద్దే మహంకాలమ్మ మధ్య భూవి వివాదం నడిచిందని ఇరువురు భూమి మాదేనంటూ మాదేనని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదించడం వల్ల ఇరువర్గాలకు నోటీసులు ఇచ్చివిచారణ చేపట్టామని అన్నారు

వీరభద్రప్పకు ఆర్ హెచ్, వన్ బి ,అడంగల్, సీసీ ఫైల్ ,ప్రకారంగ రెవిన్యూ రికార్డులో పేరు నమోదు అయిందని దాని ప్రకారం గా జెసి కోర్టుకు నివేదిక సమర్పించామని అలాగే మహంకాళమ్మ , సుమకు ఉన్న రెవెన్యూ రికార్డులను పరిశీలించి జెసికి నివేదిక ఇచ్చామని అన్నారు భూమి చుట్టూ ఉన్న రైతులను రెవెన్యూ అధికారులు వీఆర్వోలు గ్రామ సేవకులతో రైతులతో విచారించగా ఎన్నో ఏళ్లుగా మహంకాళమ్మ అనుభవంలో ఉన్నట్లు తెలిపారని అన్నారు వీరభద్ర ప్పావారసులకు, మహంకాళమ్మ కుటుంబానికి రెవెన్యూ చట్టం ప్రకారం ఎలాంటి పక్షపాతం నిర్వహించకుండా సహకరించామని అన్నారు తమపై నిందలు వేయడానికి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం బాధగా ఉన్నదని అన్నారు రైతులకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు వీరభద్రప్ప కుటుంబానికి ఏమైనా తప్పు జరిగి ఉంటే కోర్టు ద్వారా గాని జిల్లా ఉన్నతాధికారుల కు ఫిర్యాదించుకోవచ్చని తాసిల్దార్ హుస్సేన్ సాబ్ పేర్కొన్నారు జేసీ ఇచ్చిన కోర్టు ఆర్డర్ ను ఆదోని సబ్ కలెక్టర్ ఉత్తర్వుల మేరకు తాము పని చేశామని ఇందులో తమ ప్రమేయం ఏమీ లేదని పేర్కొన్నారు.

# అభివృద్ధిని చూసే ఓటేయండి-ఆర్థిక మంత్రి బుగ్గన

**విశాలాంధ్ర– డోన్ రూరల్:** అభివృద్ధి ని చూసి ఓటు వేయాలని ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.డోన్ లో 100 పడకల ఆస్పత్రి సహా ఒకేరోజు రూ.102 కోట్లతో కీలకమైన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూకొన్నేళ్ల క్రితం వరకూ డోన్ నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో ఒకటిగా నిలిచిందనీ,చదువుతోనే ఎదగగలమనే ఆలోచనతోనే నియోజకవర్గ అభివృద్ధికి సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో శ్రీకారం చుట్టడం జరిగిందని, ప్రజలు గెలిపించినందువల్లే శాశ్వతంగా నిలిచిపోయే పనులు చేశామని తాగునీటి సమస్య వస్తే నీళ్లివ్వకుండా స్విమ్మింగ్ పూల్ అవసరమా అని టీడీపీ ప్రశ్నిస్తుందని అందుకు సమాధానంగా 2 నెలల్లో బిందెలతో అవసరం లేకుండా ప్రతి ఇంటికి తాగునీరిస్తాం తెలిపారు. నియోజకవర్గంలో 40,50 ఏళ్లుగా రోడ్లులేని ఊళ్లకు కూడా రహదారులు వేశాం డోలిలో మోసుకుని వెళ్లి వైద్యం చేయించుకునేంత మారుమూల గ్రామాలైన కనుమకింది కొట్టాల, కౌలుపల్లె, గుట్టలపల్లె లాంటి 50 కుటుంబాలుండే పల్లెలకు కూడా రోడ్లు,ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలు, బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లు, ఎమ్ఎస్ఎమ్ఈ సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లు అభివృద్ధి వంటి పనులు టిడిపి నాయకులకు కనిపించడం లేదు అన్నారు.రూ.351 కోట్లతో డోన్ నియోజకవర్గమంతా ఇంటింటికి శుద్ధమైన తాగునీరిచ్చే వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తి,ప్యాపిలి, డోన్ మండలాల్లో 36 చెరువులకు నీరు నింపామనిప్రజలను ఉద్ధరిస్తామని ప్రగల్భాలు పలికిన గత పాలకులు కనీసం మరుగుదొడ్లు కూడా కట్టలేదనీ టిడిపి నాయకులపై నిప్పులు చెరిగారు.సుమారు రూ.75 కోట్లపైన ఖర్చుపెట్టి శ్రీ మద్దిలేటి స్వామి, కంబగిరి, ముచ్చట్ల, గుండాల క్షేత్రాలకు పున:వైభవం ,రూ.650 కోట్లపైన నిధులతో డోన్ మారుమూలలకు రహదారులు,రూ.750 కోట్లతో జాతీయ రహదారి యుద్ధప్రాతిపదికన పూర్తవుతోందనిబిలసర్గం గుహలు, వెంకటాపురం, వాల్మీకి గుహలు, నగరవనం వంటి పర్యాటక ప్రాంతాలుగా చేశామని తెలిపారు.

### బాబు కే గ్యారెంటీ లేదు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకే గ్యారెంటీ లేదని అటువంటివాడు ప్రజలకు ఏమి గ్యారెంటీ ఇస్తాడని తెలిపారు. బాబు ఉద్యోగులు, ఫ్రీడం ఫైటర్లు, జర్నలిస్ట్ లకు రాయితీలు వద్దని మనసులో మాట పుస్తకం రాశారనీ అలాంటి మనిషి ఎన్నికలొచ్చేసరికి మహిళలకు ఉచిత ప్రయాణమంటూ ప్రచారం చేయడంపొదుపు మహిళల రుణాలకు వడ్డీ మాఫీ చేస్తామని మోసపూరిత మాటలే అన్నారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో డ్వాక్రా సంఘాల అప్పులకు వడ్డీ మూడు విడతలు పూర్తి చేశా మని అమ్మఒడి, చేయూత, చేదోడు, మహిళల కోసం పారదర్శకంగా ప్రత్యేక పథకాలు అమలు అమలు చేసిన ఘనత వైసిపి పార్టీది అన్నారు.గ్యాస్ సిలిండర్లు ఉచితమంటూ మళ్లీ అమాయక మహిళలను మోసం చేసే కుట్ర బాబు ష్యూరిటీ, వస్తున్నా మీకోసం, రా కదలిరా అంటూ నకిలీ ప్రచార కార్యక్రమాలు ప్రజలు నమ్మరని తెలిపారు.నిరుపేద ప్రజలకు సెంటున్నర ప్లాటు పేరుతో ధర్మవరం సుబ్బారెడ్డి మాయ మాటలురూ.800 కోట్లతో పేద ప్రజలకు సెంటున్నర ప్లాట్లు ఇవ్వడం అవుతుందఇది టీడీపి ఇంఛార్జ్ కన్నింగ్ రాజకీయవ్యక్తిగత సోషల్ మీడియా, ఎల్లో మీడియాతో డోన్ ఇంఛార్జ్ విష ప్రచారంమంత్రి ఎక్కడా అంటూ టీడీపీ నేతలు అడుగుతున్నారుడోన్ లో కట్టిన ప్రతి బడి, గుడి, ఆస్పత్రిలో మంత్రి ఉన్నాడంటూ మంత్రి బుగ్గన కౌంటర్ ఇచ్చారు.అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి అంటున్న ధర్మవరం సుబ్బారెడ్డి ఎంతో మందికి టోపీలు పెట్టారని ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, మండల వైసీపీ అధ్యక్షులు మల్లెంపల్లి రామచంద్రుడు, వైస్ ఛైర్మన్ జాకీర్, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డోన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో వెంకట్ రెడ్డి, ఎంఆర్వో విద్యాసాగర్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతివిద్యార్థి విద్యతోపాటు దేశభక్తిని కూడా అలవర్చుకోవాలి

**విశాలాంధ్ర -కర్నూలు సిటీ :** విద్యార్థులు విద్యతో పాటు విలువలతో కూడిన దేశభక్తిని కూడా అలవర్చుకోవాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందడానికి ఉపయోగపడే పౌరులుగా తయారవుతారని శ్రీ కృష్ణదేవరాయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు అన్నారు. ఆదివారం స్థానిక టీజీవి కళాక్షేత్రం నందు రాయల్ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(రోపా) ఆధ్వర్యంలో బలిజ మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ బాగా చదువుకుంటున్న బలిజ మెరిట్ విద్యార్థులకు గత 20 సంవత్సరాలుగా ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటిదాకా రెండు తెలుగు రాష్ట్రాల్లో 21 కోట్ల రూపాయలు తమ శ్రీకృష్ణదేవరాయ చారిటబుల్ ట్రస్ట్ నుంచి నిధులు అందించామని ఆయన తెలిపారు. ట్రస్టు ద్వారా ఉపకార వేతనాలు పొందినవారు ఉన్నత విద్యలు అభ్యసించి దేశానికి ఉపయోగపడే విధంగా, మంచి మంచి రంగాలలో స్థిరపడ్డారని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, దేశభక్తి, సేవాగుణం అలవర్చుకుంటే వారు ఉన్నత శిఖరాలకు ఎదగడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రామచంద్ర ప్రభు తెలిపారు. ఉపకార వేతనాల కొరకు కోట్లాది రూపాయలు ఎందుకు వెచ్చిస్తున్నారని కొందరు అడిగారని.. చిన్నప్పటి నుంచి పేదరికంలో పెరిగిన తాను స్కాలర్షిప్ ల ద్వారానే విద్యను అభ్యసించానని, అలా వచ్చిన డబ్బుతోనే సొంతంగా వ్యాపారాలు స్థాపించి ఈరోజు ఈ స్థాయికి వచ్చానని చెప్పినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత, సేవా దృక్పథంతో మరొకరికి సహాయం అందించాలి అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో కలిగించాలన్నదే తన ఆశయమని రామచంద్ర ప్రభు అన్నారు. 123 మంది విద్యార్థులకు ఆయన ఉపకార వేతనాలను పంపిణీ చేశారు.

# కూత వేటు దూరంలో పేలుళ్లు - బీటల వారుతున్న గృహాలు

## నిబంధనలు పాటించని క్వారీ యజమానులు

## క్వారీలలో భారిగా నిలువ ఉంచిన బ్లాస్టింగ్ పౌడర్, పూస గుండ్లు

## ప్రాణ భయంతో ఉలిందకొండ ప్రజలు- మామూళ్ల మత్తులో అధికారులు

**విశాలాంధ్ర - కల్లూరు:** గ్రామాలకు కూత వేటు దూరంలో భారీ బ్లాస్టింగ్లు పేలుస్తుండడంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించే పరిస్థితులు దాపరిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామ సమీపంలో ఉన్న కంకర క్వారీలలో గత కొన్ని ఏళ్లుగా స్వేచ్ఛగా భారీ పేలుళ్ల అనుమతులకు మించి పేలుస్తుండడంతో ఇల్లు పునాదుల సైతం దద్దరిల్లి గృహాలు బీటలు వాడుతున్నాయి. బ్లాస్టింగ్ క్వారీలలో వందల సంఖ్యలో నిత్యం బ్లాస్టింగ్ చేస్తుండడంతో ప్రజలు ఇళ్లల్లో ఉండేందుకు జంకుతున్నట్లు పేర్కొంటున్నారు. మరోపక్క బ్లాస్టింగ్ కు వాడే పౌడర్ పూస గుండ్లు భారీగా ఎలాంటి భద్రత లేకుండా వారిలో నిలువ ఉండడంతో ఏదైనా ప్రమాదం చోటుచేసుకుని పేలుడు పదార్థాలకు అంటుకుంటే భారీ మూల్యం చెల్లించుకునే పరిస్థితులు ఉన్నప్పటికీ యజమానులు మాత్రం తమకేం పట్టిపటనట్లుగా వ్యవహరిస్తూ స్వేచ్ఛగా వారి వ్యాపారాలను సాగిస్తూ జోబును నింపుకొని కోట్లకు పడిగెడుతున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. జిల్లాలో ఆలూరు నియోజకవర్గం పరిధిలో గతంలో పేలుడు పదార్థాలకు నిప్పు అంటుకొని వందలాది మంది కార్మికులు గాయపడి పదుల సంఖ్యలో మృతి చెందిన సంఘటనలు నెలకొన్నాయి. క్వారీలలో పనిచేసే వాహనాల సైతం కాలం చెల్లిన వాటిని వాడడంతో పెను ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అనేకసార్లు వాహనాలు అదుపుతప్పి కార్మికులు ప్రాణాల సైతం కోల్పోయిన పరిస్థితుల్లో చోటుచేసుకున్నాయి. కొంతమంది అవయవాలు కోల్పోయి వికలాంగులుగా వారి బతుకు బండిని చాలీచాలని ఆదాయాలతో నెట్టుకొస్తున్నారు. క్వారీలలో వచ్చిన కంకరలను ప్రత్యేక వాహనాల ద్వారా ఎలాంటి రాయల్టీ అనుమతులు లేకుండానే స్వేచ్ఛగా ఇతర ప్రాంతాలకు కంకర తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చుటపు చూపులా వెళ్లి వారిచ్చే నెలమాములను పుచ్చుకొని పట్టించుకోవడంలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి . ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ఇల్లీగల్ గా జరుగుతున్న పనులపై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాష్ట్రస్థాయి వృషభరాజముల బలప్రదర్శన పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ నిలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆశీస్సులతో 13 వ వార్షికోత్సవ సందర్భంగా ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలను ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, మండల కన్వీనర్ బిఆర్ బసిరెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్న కేశవ రెడ్డి మాట్లాడుతూ రైతు సోదరుల ఉత్సాహం కొరకు ప్రతిఏటా పట్టణంలో శ్రీనిలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన రైతులందరికీ జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఎద్దుల బల ప్రదర్శన కోసం వచ్చిన ప్రతి కాడి గెలుపు కొరకు కాకుండా, గెలుపోటములు సమానంగా భావించి తమ ఎద్దుల ప్రదర్శన కోసం గెలవడానికి కావలసిన నైపుణ్యాభివృద్ధిని పెంపొందించు కోవాలని సూచించారు.నాయకులు, భీంరెడ్డి, ఎంపీపీ కేశన్న, పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్, కార్యకర్తలు, రైతులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తికొండకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

**విశాలాంధ్ర-హెాలగుంద:**పత్తికొండలో ఆదివారం జరిగే తెలుగుదేశం పార్టీ చేపట్టిన రా కదలిరా బహిరంగ సభకు వస్తున్న జాతీయ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కోసం మండల టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య భారీ వాహనాలతో భారీ సంఖ్యలో తెలుగుతమ్ముళ్లతో బయలుదేరారు. నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కార్యకర్తలు బయలు దేరామని అన్నారు. కోట్ల యూత్ చొక్కాలను టిడిపి యువ నాయకులు వేసుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే టిడిపి సీనియర్ నాయకుడు ఈ గోవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 30 వాహనాల్లో టిడిపి సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు స్థానిక సిద్దేశ్వర రైస్ మిల్ నుండి పత్తికొండకు వెళ్లారు తెలుగు తమ్ముళ్లు వేరువేరుగా తమ అనుచరు వర్గాలను వాహనాలతో బయలు దేరారు ఆలూరు నియోజకవర్గం మాజీ టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ అనుచరులు వాహనాల్లో తరలి వెళ్లారు వీరభద్రగౌడ్ ఫోటోలున్న బనియన్లను వేసుకొని టిడిపి కండువా కప్పుకొని నాయకులు బయలుదేరారు. సీనియర్ టిడిపి నాయకుడు గోవింద్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడానికి టిడిపి నాయకులు కార్యకర్తలు పోరాడాలని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కొనసాగితే రాష్ట్రాభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. భారీ సంఖ్యలో మండలం నుండి తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, జనసేన నాయకులు, వాహనాల్లో బయలుదేరి వెళ్లారు.

# కోడికత్తి శ్రీను కుటుంబానికి అండగా సమతా సైనికుల నిరవధిక నిరాహార దీక్షలు

**విశాలాంధ్ర-ఎమ్మిగనూరు :** కోడికత్తి శ్రీనుని అడ్డం పెట్టుకుని అధికారం లోకి వచ్చిన జగన్ ప్రభుత్వానికి అదే కోడికత్తి శ్రీను పోరాటంతో అంతం ఆరంభం చేశామని రాయలసీమ కన్వీనర్ రంగయ్య తెలిపారు.కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణం లో కోడికత్తి శ్రీను కుటుంబానికి అండగా మూడవ రోజుకి సమతా సైనికుల నిరవధిక నిరాహార దీక్షలు చేరగా, వారికి ఆదివారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరెడ్డి దీక్షా శిబిరానికి చేరుకుని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తక్షణమే జగన్ కోర్టుకి వెళ్లి సాక్ష్యం చెప్పిశ్రీనుని బయటకు తీసుకుని రావాలని సమతా సైనికులు మల్లేష్ పరమేష్ డిమాండ్ చేశారు.అత్యుత్తమ న్యాయస్థానాలు కూడా ఈ విషయం పై ఆలోచన చేయాలని వందమంది దోషులు తప్పించుకున్న ఒక నిర్దోషికి శిక్ష పడకూడదని చెప్పే న్యాయ స్థానాలు కూడా ఐదు సంవత్సరాలనుండి జైల్లో పెట్టడం ఏంటని ,మరి కోర్ట్ కి రాకుండా దిక్కరణ చేస్తున్న జగన్ పై చర్యలు ఏవని యువదళం జిల్లా అధ్యక్షులు నల్లన్న బలరాం నర్సింహా ప్రశ్నించారు. సాక్షత్ సోనియా గాంధీ తన భర్త రాజీవ్ హత్య కేసులో దోషులకు క్షమాబిక్ష పెట్టిందని అది జగన్ తెలుసుకోవాలని రంగయ్య హితవు పలికారు.చిన్న గాయనికి ఐదు సంవత్సరాలనుండి జైల్లో శిక్ష పడేలా జగన్ విచారణ పేరుతో కాలయాపన చేశారని జిల్లా అధ్యక్షురాలు సావిత్రమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.కోట్లు ఖర్చు పెట్టి విగ్రహాలు నిలబెడితే సామజిక న్యాయం అయినట్టా అని సీనియర్ నాయకులు కడిమెట్ల గోవిందు రంగన్న లు జగన్ ను ప్రశ్నించారు. ఈ ఉద్యమం అంతం కాదని ఆరంభం అని హెచ్చరించారు. తక్షణమే సాక్ష్యం చెప్పాలని కోడికత్తి శ్రీను ని విడుదల చేపించాలని జిల్లా మహిళ అధ్యక్షురాలు సావిత్రి డిమాండ్ చేశారు. ఈ పోరాటం పలుపంచుకున్న ప్రజా సంఘాలు దళిత సంఘాలకు ప్రజా సంఘాలకు రంగయ్య గారు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.కార్యక్రమం లో కుంకునూరు ఓసురు మల్కాపురం కడిమెట్ల గంజిల్లా మాలలు పాల్గొన్నారు.

# రీసైక్లింగ్ ఆర్ట్‌లో ప్రతిభ చాటుతున్న ఫణీంద్ర కుమార్

**విశాలాంధ్ర-బనగానపల్లె :** రీసైక్లింగ్ ఆర్ట్ లో భాగంగా వ్యర్థాలతో వివిధ కళాకృతులు రూపొందిస్తూ పలు అవార్డులు గెలుపొందిన ఫణీంద్ర కుమార్ బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసిరాజారెడ్డి తన కార్యాలయంలో ఘనంగా సన్మానించి మెమొంటో నగదు పురస్కారం అందించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ పసుపుల గ్రామానికి చెందిన ఐతా నాగరాజు, సుభాషిని దంపతుల కుమారుడు ఫణీంద్ర కుమార్ డిగ్రీ వరకు చదువుకొని రీసైక్లింగ్ ఆర్ట్ పై ఆసక్తితో ఖాళీ సిగరెట్ ప్యాకెట్లు, ప్లాస్టిక్ బాటిల్స్ , ఫ్యాబ్రిక్స్ తదితర వ్యర్థాలతో పలు రకాల ఆకృతులను తయారు చేసి 2021 డిసెంబర్లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, 2022 జనవరిలో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, మరల 2023 డిసెంబర్లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ పలు అవార్డులను పొందడం సంతోషించదగ్గ విషయం అని ఫణీంద్ర కుమార్ భవిష్యత్తులో మరిన్ని అద్భుత కళాకృతులు తయారుచేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం సుధాకర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామసుబ్బయ్య , బొబ్బల మహేశ్వర్ రెడ్డి, కోటా సుబ్బరాయుడు, ఏచూరి సుబ్రమణ్యం, తేలపురి సుబ్బారాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి, చాంద్ భాషా పాల్గొన్నారు.

## పత్తికొండకు బయలు దేరిన టీడీపీ నేతలు

**విశాలాంధ్ర -గోనెగండ్ల:** మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆదివారం ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు, మాట్లాడుతూ చంద్రశేఖర్, వేంకటేశ్వర్లు, రంగస్వామినాయుడు, మునిస్వామి, నాగరాజు, వినోద్, తెలుగు దేశం పిలుస్తోంది రా... కదలి రా కార్యక్రమం కు మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పత్తికొండకు బయలు దేరారు. కార్యక్రమంలో మారేష్,చంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - ఆదోని :** స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యూత్ యువకులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆదోని బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న విమల రీజెన్సీ 5 స్టార్ హెాటల్ మరియు కన్వెన్షన్ సెంటర్ నందు, విమల రీజెన్సీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ అథారిటీ మరియు స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, వారి సహకారంతో యువతీ, యువకుల కొరకు మినీ జాబ్ మేళాను నిర్వహించారు. ముందుగా సబ్ కలెక్టర్, ఆదోని ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతీ యువకులకు ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి దోహదపడే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోని భవిష్యత్తులో రాణించాలని ఎమ్మెల్యే యువతకు సూచించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదోని నియోజకవర్గంలో రూ.500 కోట్లతో మెడికల్ కాలేజ్ నిర్మాణం, రూ.242 కోట్లతో ఆదోని బైపాస్ రోడ్డు నిర్మాణం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, మహిళా ఆసుపత్రి నూతన భవనాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పట్టణ , గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీ సమస్య లేకుండా ఏర్పాటు లాంటి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. బైపాస్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య తీరుతుందని తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విమల రీజెన్సీ 5 స్టార్ హెాటల్ యజమాని పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాతృభూమికై సేవ చేయాలన్న తపనలో భాగంగా రూ .100 కోట్లు పెట్టుబడులతో ఫైవ్ స్టార్ హెాటల్ కన్వెన్షన్ సెంటర్ తో పాటు ఫుడ్ కోర్ట్, రెస్టారెంట్లు, హెల్త్ క్లబ్, వెల్నెస్ సెంటర్, ఫ్యాషన్ స్టోర్స్ మరియు సూపర్ మార్కెట్ తో ఏర్పాటు చేశామన్నారు. వీలైనంత మేరకు అనేక అభివృద్ధి పనులకు తోడ్పడుతానని అన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ రంగ ఉత్పత్తులను ఎగుమతులు దిగుమతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, విమల రీజెన్సీ 5 స్టార్ హెాటల్ మరియు కన్వెన్షన్ సెంటర్ యజమాని పవన్ కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్, పర్యాటకశాఖ డైరెక్టర్ గోపాల్, ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సొసైటీ సీఈవో హేమలత రాణి, తదితరులు పాల్గొన్నారు.

# విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశాలతో తరలిన టీడీపీ శ్రేణులు

**విశాలాంధ్ర-సి.బెళగల్ :** నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీఇంచార్జి డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశాలతో పార్టీ నాయకులు కార్యకర్తలు పత్తికొండ సభకుభారీగా తరలి వెళ్లారు.చంద్రబాబు నాయుడు పత్తికొండ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వస్తున్నందున మండల కేంద్రమైన సి.బెళగల్ తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని నియోజకవర్గ మాజీ సమన్వయకర్త డి విష్ణువర్ధన్ రెడ్డి అనుచరవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దాదాపు 50 వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు.

### ఉత్తమ సేవకుడుగా కానిస్టేబుల్ సురేష్



**విశాలాంధ్ర - కల్లూరు:** విధి నిర్వహణలో అందించిన సేవలను ప్రశంసిస్తూ ఉత్తమ సేవకుడిగా సేవలందించాడని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ప్రశంస పత్రం కానిస్టేబుల్ సురేష్ కుమార్ కు అందజేశారు.ఈ మేరకు కర్నూల్ నగరంలోని పేరల్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. అందులో భాగంగా ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సురేష్ కుమార్ సేవలను గుర్తించిన జిల్లా ఉన్నతాధికారులు ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. దీంతో తోటి సిబ్బంది సురేష్ కుమార్ ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.